# అపరాధమును గూర్చిన వివరణ, దానితో వ్యవహరించాల్సిన విధానం.

(క్షమాపణను గూర్చిన సంగ్రహ వ్యాసం)

A dictionary definition of guilt might be something like: "the fact or state of having done wrong."

అపరాధము అన్న పదమునకు నిఘంటువులో "తప్పు చేసానన్న వాస్తవం లేక స్థితి" అని చెప్పబడినది.

---

**ఇది, లేఖనానుసారమైన క్షమాపణను గూర్చి వ్రాయబడిన వ్యాసములోని 6 భాగములను** గూర్చిన సంగ్రహ వ్యాసము. అది మన అపరాధములకు నిజమైన పరిష్కారము. మొత్తం వ్యాసమంతా చదువుటకు తీరిక లేని వారికి ఒక అవగాహన కలిగించాలనే ఉద్దేశముతో, ఈ సారాంశమును అందుబాటులోనికి తేవడం జరిగింది. ఇది గనుక మీరు చదివితే, మొత్తం వ్యాసం చదువుటకు తప్పక ఉపక్రమిస్తారనేది నా నమ్మకం. ఇంకాస్త ముందుకు చదివితే, అపరాదమును గూర్చియు, క్షమాపణను గూర్చిన **మీ అభిప్రాయములను మాతో పంచుకొనుటకు** ఒక అవకాశం లభిస్తుంది. **ఇతరుల అభిప్రాయములను తెలుసుకొనే వీలుంటుంది.**

---

అపరాధం అనేది ఒక వాస్తవంకన్నా, స్థితికన్నా మరింత పెద్దవిషయమని మొదట గ్రహించాలి. ఇందులో అనేక భావోద్రేకాలు ఇమిడి యున్నాయి. సహజంగా, మనం ఎవరి విషయములోనైతే తప్పు చేసామో, వారు మనలను వెలివేసారనే భావన లేక మనలను ఎడబాసినారనే వేదన, తప్పక మనలను కమ్మేస్తుంది. వారిని నొప్పించాము గనుక, మనం వారి మంచితనమును కోల్పోయామని, లేక వారు మనపట్ల కోపోద్రేకులవుతారనే ఆలోచన, మన మనస్సులోనున్న నెమ్మదిని దూరం చేస్తుంది. చాలా సార్లు మననిర్వాకం మనలను సిగ్గుపరుస్తు ఉంటుంది. "అపరాదం"నకు, "సిగ్గు"కు మధ్య వ్యత్యాసమున్నది.

అపరాధం, క్షమాపణ, అనే రెండు విషయములను నీకున్న అనుభవాలన్నిటిలోనుండి పరికించడానికి ప్రయత్నించు, అప్పుడు, వాస్తవానికి క్షమాపణ అనేది ఇద్దరి మధ్య జరిగే వ్యవహారమని నీకు అర్థమవుతుంది. ఇందులో ఇద్దరి ప్రమేయం తప్పనిసరి. దేవునితోనైతే, క్షమాపణ అడుగుదామని అనిపిస్తుంటుంది. ఆయనకు సమ్మతమైతే, మనలను క్షమిస్తాడని భావిస్తాము, అప్పుడే "క్షమించబడ్డాము" అనే భావం కలుగుతుంది. ఇందులో చాలా విషయాలు ఇమిడియున్నవి, గాని అంతకంటే సుందరమైన సత్యం ఒకటుంది. దానిని మీరు అవగాహన చేసుకోగలిగితే, అది "అపరాధం"ను గూర్చిన మరింత లోతైన అవగాహన మనకు కలగడానికి దోహదం చేస్తుంది, గనుక మనం అపరాధభావనతో నలిగిపోకుండా మరింత స్వేచ్ఛగా, హాయిగా, మన జీవితమును కొనసాగించడానికి ఉపయుక్తమవుతుంది.

బైబిలులో నున్న (అసలు భాషా)పదములకు, ప్రస్తుతము మనం మన భాషలో చదువుతున్న తర్జుమాకు ఉన్న వ్యత్యాసం వలనకొన్ని పదములకు ఉన్న అసలైన అర్థాన్ని గమనించలేకపోయాము. "క్షమాపణ" అన్న పదమునకు గ్రీకు భాషలో ఉపయోగించిన పదం - "ఖారిజ్జోమాయి"(**charizomai**). ఇది క్షమాపణ అనుభవించిన వ్యక్తి, తనను క్షమించిన వ్యక్తిని గూర్చి చెప్పే సంధర్భములో వినియోగించే పదమును సూచిస్తున్నది. మరోప్రక్క, ఇద్దరి మధ్య జరిగిన వ్యవహారమును సూచించుటకు వేర్వేరు గ్రీకు భాషాపదములు కలవు, అవి -"అఫియెమీ"&"అపొలుఓ" (**apheimi and apoluo**). ఈ పదములు, క్షమించబడిన వ్యకిలో చోటుచేసుకొంటున్న పరిణామములను వివరించుచున్నవి. ఇటువంటి పదములను గూర్చిన పూర్తి అధ్యయనాన్ని మేము ప్రచురించాము, దానిని పఠించగలిగితే ఈ విషయములలో మీరు మరింత అవగాహనను పెంపొందించుకొనగలరు. "అపరాధం"గూర్చి మనకున్న అవగాహనలో ఉన్న లోపమును కూడా మీరు తేలికగా గ్రహించగలుగుతారు.

మన ఊహాకందనంత హెచ్చుగా, దేవుడు మనలందరినీ ప్రేమించుచున్నాడు. ఆయన మన ప్రతీ దోషమును క్షమిస్తున్నాడు, అంటే దాని అర్థం ఇక వాటినెన్నటికినీ జ్ఞాపకం చేసుకోడు. ఆయనకు మనపై ఎటువంటి కోపం లేదు. మనపై ఆయనకున్న శ్రద్ధ, ప్రేమలు ఏమాత్రం తగ్గిపోవు. గ్రీకు భాషలో వ్రాయబడిన అసలు పదం "ఖారిజ్జోమాయి", మనపట్ల క్షమించే దేవునికి ఉన్న దృక్పదమును ఈపదం తెలియజేయుచున్నది.

ఆయన మనస్సు ఇటువంటిదని నీకు అనిపించినా, అనిపించకపోయినా, అది నీకు తెలిసినా, తెలియకపోయినా, దేవుడు నిన్ను క్షమిస్తాడు. దానిని సాధించడానికి నీవెటువంటి కృషిచేయనక్కరలేదు. దానిని అంగీకరిస్తే చాలు. ఆయన ప్రేమను, అనుగ్రహమును గ్రహించగలిగిననాడు, ఆయన క్షమించాడన్న భావం నీ హృదయములో ఉద్భవిస్తుంది. దానిని - అనగా, చివరిగా నీ హృదయములో చోటుచేసుకొనే ఈ అనుభవమును "అఫియెమీ"&"అపొలువో" అనే పదములు సూచించుచున్నవి. గుర్తుంచుకో, తలిదండ్రుల ప్రేమను ఎవరూ కష్టపడి సంపాదించుకొనరు, అది ఉచితముగా అనుగ్రహించబడేది.

యేసయ్య ఎప్పుడు ఏమి మాట్లాడినా, ఏ కార్యం చేసినా అవి, తన తండ్రి స్వభావమునకు అనుగుణ్యముగానే ఉండేవి. ఆయన సిలువలో వ్రేలాడుతున్నప్పుడు, "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించమని(అఫియెమీ)" తండ్రిని వేడుకొన్నారు. ఆ ప్రార్థనలో, వారిని క్షమించే(ఖారిజ్జోమాయి) ఆలోచన కలిగియుండమని ప్రార్థించలేదు. అందుకు భిన్నంగా, తనను అపహాస్యం చేస్తూ, హింసించుచున్న సైనికులు, తాము క్షమించబడ్డామనే విషయమును గ్రహించేటట్లు, వారిని అట్టి అవగాహనలోనికి నడిపించుమని తండ్రిని వేడుకొంటున్నారు.

అయితే, క్షమాపణకు మరొక కోణం కూడా ఉంది - అది చట్టప్రకారమైనది - మన పాపముల విషయమై చెల్లించబడిన పరిహారమును, మనం అంగీకరించడముతో, అది ముడిపడియున్నది. మనకు దేవుని ప్రేమను గూర్చి, మనలను అంగీకరించగల ఆయన మంచి హృదయమును గూర్చిన సరియైన అవగాహన ఏర్పడినప్పుడు, మన పక్షముగా, మన స్థానంలో బలియైన యేసుక్రీస్తు శిలువయాగములో, మన పాపములకు, దోషములన్నిటికి న్యాయపరిహారము చెల్లించబడినదని గ్రహించినప్పుడు, ఆ సత్యమును అంగీకరించగలిగినప్పుడు, మన మనస్సాక్షి శుద్ధీకరించబడి, పరలోకరాజ్యములో ప్రవేశించుటకు అర్హులమై, రక్షింపబడుదుము.

www.jesus-resurrection.info

# లేఖనానుసారమైన క్షమాపణ - ఇందులో రెండు రకములున్నాయా?

(మొదటి భాగము)

## ఉపోద్ఘాతం:



లేఖనానుసారమైన క్షమాపణను వెదకుచున్నావా? దేవుడు నిన్ను క్షమించాడో లేదోనని నీవెపుడైనా ఆందోళనకు గురయ్యావా? సతమతమయ్యావా? దేవునితో అనుదిన సహవాసములో - క్షమించబడ్డాననే భావన కలిగిందా? అపరాధభావన వెంటాడుతున్నదా? అపరాధభావన యొక్క దుష్ప్రభావం నీ మనస్సును ఎంతగా కలతపరచగలదో గుర్తించావా? - అది అంత మంచిది కాదు. ఆరోగ్యం, క్షమాపణ, ఈ రెండూ ఒకదానితో మరొకటి ముడివేయబడియున్నవి. అపరాధభావన మనస్సును గాయపరస్తుంది, దానివలన నీశరీరఆరోగ్యం ఖచ్చితంగా దెబ్బతింటుంది. నీవు అపరాధభావంతో సతమతమవుచున్నట్లయితే, క్షమాపణను గూర్చిన సరియైన అవగాహనలోనికి రావల్సిందే. దానిని నీవు వెదకాలి, శోధించాలి, కనుగొనాలి. అయితే, క్షమాపణను ఎలా అర్థం చేసుకోవాలో, దానిని ఎలా సంపాదించుకోవాలో, మనకేమైనా తెలుసునా?

## క్షమాపణ జరగాలంటే, అందులో ఇరువురి ప్రమేయం తప్పనిసరి:


మొదటిగా, క్షమాపణ అనేది రెండు పక్షముల మధ్య జరిగే ఒక వ్యవహారమని అర్థం చేసుకోవాలి. క్షమాపణలో,క్షమించేవాడుంటాడు - అనగా, క్షమాపణను అందించేవాడు; అలాగే క్షమించబడేవాడుంటాడు - అనగా, క్షమాపణను అందుకొనేవాడు (అంగీకరించేవాడు లేక పొందుకొనేవాడు). దీనినిబట్టి క్షమించడమనేది దేవుడొక్కడే చేసేది కాదు, ఆయన క్షమిస్తున్నాడు, దానిని మనం పొందుకొంటున్నాము. లేఖనములలో, క్షమాపణను గూర్చి వ్రాయబడిన వివిధ వాక్యభాగములను పరిశీలించుచూ, క్షమాపణను అర్థం చేసుకోవడానికి ప్రయత్నంచేద్దాం. క్షమించేవానిని గూర్చి, అదే విధముగా, క్షమించబడేవారిని గూర్చి చెప్పబడిన భాగములను అధ్యయనం చేద్దాం. దీని గురించి బైబిలు గ్రంథములో ఏమి చెప్పబడినదో పరిశీలిద్దాం.

---

దేవుడు నిన్నెప్పుడూ క్షమిస్తున్నాడు, ఇది నిజంగా ఒక శుభవార్త. నిన్ను విరోధిగా ఆయనెపుడూ భావించలేదు అన్న విషయం నీవుగ్రహించేకొద్దీ పులకరిస్తావు, దేవునితో సాన్నిహిత్యము కొరకు ప్రోత్సహించబడతావు.



ధర్మశాస్త్రము
(మనలను రక్షించడానికి)
రాతిపలకల మీద వ్రాయబడగా
(చిరస్థాయిగా నిలచిపోవడానికి),
యేసయ్య మన పాపములను
ఇసుకలో వ్రాసినాడు
(వెంటనే తుడిచివేయడానికి
ఇష్టపడుతున్నాడు).



# క్షమాపణ అంటే ఏమిటి? దాని వివరణ

(రెండవ భాగము) **ఇందులో ఇరు పక్షముల వ్యవహారము తప్పనిసరి.**

---

క్షమాపణను గూర్చి బాగా అర్థం చేసుకోవాలంటే, ఈ క్షమాపణ వ్యవహారములో పాలుపంచుకొంటున్న ఇరు వర్గాలలో ఏమి జరుగుచున్నదో, దానిని గూర్చి దైవగ్రంథమైన బైబిల్ ఏమి చెప్పుచున్నదో, దానిని తెలియజేయుటకు మాతృ భాషలో వ్రాయబడిన పదముల పాత్ర ఏమిటో గమనించాలి. క్షమాపణను గూర్చి మనకు వివరించడానికి వ్రాయబడిన కొన్ని వాక్యభాగములను మీతో పంచుకొంటాను తద్వారా అవి మన అవగాహనలో ఉన్న అయోమయస్థితిని తేటపరుస్తాయి. ఆ తరువాత వాక్యభాగములలో ఉన్న ప్రతీ వచనమును అధ్యయనం చేద్దాం. నాకనిపించేదేమిటంటే, నీవు అపరాధ భావముతో ఎక్కువగా నలిగిపోతున్నట్లయితే, లేఖనములలో క్షమాపణను గూర్చి ఇవ్వబడిన వివరణను నీవు బాగా అర్థం చేసుకోగలుగుతావు.

---

**మొదటిగా ఈ క్రింది వచనములను పరిశీలించుదాం:**

"అయితే వారును మా పితరులును, గర్వించి, లోబడనొల్లక, నీ ఆజ్ఞలకు చెవియొగ్గకపోయిరి... అయితే నీవు క్షమించుటకు సిద్ధమైన దేవుడవును..."(నెహెమ్యా 9:16 - 17)

ఈ వాక్యభాగములో, దేవుని క్షమాపణ వారికి ముందుగానే ఇవ్వబడినదా? లేదు, ఆయన "క్షమించుటకు సిద్ధమైన దేవుడు" అని ఉంది. అంటే క్షమాపణ అందించడానికి సిద్ధంగా ఉన్నాడన్నమాట. అంటే ఈ భాగం వ్రాసేటప్పటికి ఆయన ఇంకా ఆ పని చేయలేదన్నమాట. ఒక వేళ వారి ప్రతిస్పందన కొరకు ఎదురుచూస్తున్నాడేమో.

దేవుడు క్షమాపణను అమలుచేయక పూర్వం ఏమి చేయాలని మనం సహజముగా ఆలోచిస్తాం? - పశ్చాత్తాపపడాలి, పాపములు ఒప్పుకోవాలి. ఆ తరువాత దేవుడు తన క్షమాపణను మనకు ప్రసాదిస్తాడు, ఆ తరువాత మనం క్షమించబడి, ఆశీర్వదించబడతాము.

ఒక వేళ క్షమాపణకు ఇవ్వబడిన ఈ వివరణ నీవనుకొంటున్నట్లుగా యుండియుండక పోవచ్చును, లేక నీవనుకొంటునట్లే అయి యుండియుండవచ్చును. కానీ, పశ్చాత్తాపపడకముందు, పాపములను ఒప్పుకొనకముందు, మనలను దేవుడు క్షమించకముందు, మన పట్ల దేవుని వైఖరి ఎలా ఉంటుందని చాలా మంది భావిస్తారు? మనవిషయములో ఆయన కోపంగా ఉన్నాడని, వ్యాకులపడుతున్నాడని భావిస్తారు. అలాగే, మనం పశ్చాత్తాపపడిన తరువాత, మన పట్ల దేవుని వైఖరి(మన సాధారణ ఆలోచన) ఎలా ఉంటుందని భావిస్తాం? ఆయన మన విషయములో సంతోషముగా ఉన్నాడని, మనమంటే చాలా ఇష్టంగా ఉన్నాడని, మనలను ఆశీర్వదించుటకు సిద్ధముగా ఉన్నాడని అనుకొంటాము. ఆయన క్షమించుటకు సిద్ధముగా ఉన్నాడు, గనుక మనము పశ్చాత్తాపపడాలి, ప్రాధేయపడాలి, అలా చేసిన తరువాత ఆయన మనలను క్షమించి, ఆశీర్వదించుటకు ముందుకు వస్తాడు. ఇంతేనా, మనం ఇలాగే భావించాలా? క్షమాపణ గూర్చి నీవనుకొంటున్నదంతా ఇదేనా?

**ఈ క్రింది వచనమును గమనించండి:**

"లేదా, దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని యెరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును, సహనమును, దీర్ఘశాంతమును తృణీకరించుదువా?"(రోమా 2:4)

ఈ వచనమును బట్టి ఆలోచిస్తే ఏది ముందంటారు? దేవుని అనుగ్రహైశ్వర్యమా? లేక మనం చెయ్యాల్సిన పనులా? - దేవుని అనుగ్రహైశ్వర్యమే ముందు అని చెప్పబడినది. దేవుని అనుగ్రహైశ్వర్యము, మారుమనస్సు పొందుటకు మనలను ప్రేరేపించుచున్నట్లయితే, ఆయన అనుగ్రహైశ్వర్యమే ముందుగా మొదలయ్యేది అని ఒప్పుకొనక తప్పదు.

**మొదట ఆయన అనుగ్రహైశ్వర్యము, ఆ తరువాత పశ్చాత్తాపం/పాపములను ఒప్పుకోవడం.**

**ఇప్పుడు 1 యోహాను 1:9 ఒకసారి చూడండి:**

"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును"(1 యోహాను 1:9)

ఈ వచనమును బట్టి ఆలోచిస్తే ఏది ముందంటారు? మన పశ్చాత్తాపమా? లేక ఆయన క్షమాపణా? - మన పశ్చాత్తాపమే. క్షమించబడాలంటే, మనం తప్పని సరిగా నిర్వర్తించాల్సిన ధర్మమును ఈ వచనం చాలా స్పష్టముగా తెలుపుతున్నది. మనం పశ్చాత్తాపపడిన మీదటనే, మనం మన పాపములను ఒప్పుకొనిన తరువాతనే ఆయన మనలను క్షమిస్తాడనేది ఈ వాక్యములో చెప్పబడిన సత్యం. అంటే, మనము పశ్చాత్తాపపడే వరకు ఆయన మనకనుగ్రహించాలనుకొన్నవి ఇవ్వడన్నమాట. అంటే, మొదట పశ్చాత్తాపం ఆ తరువాతే క్షమాపణ.

www.jesus-resurrection.info

**మొదట పశ్చాత్తాపం/పాపములను ఒప్పుకోవడం, తరువాత పాపక్షమాపణ.**

తికమకగా అనిపించడం లేదా? మొదటి భాగములోనేమో, మనం పశ్చాత్తాపపడి, మన పాపములను ఒప్పుకుంటే, ఆయన క్షమించుటకు సిద్దంగా ఉన్నాడని భావించాము. రెండవ భాగంలో, ఆయన అనుగ్రహైశ్వర్యం పశ్చాత్తాపపడుటకు మనలను ప్రేరేపిస్తున్నదని తలంచాము, ఇప్పుడు, మూడవ భాగంలో, పశ్చాత్తాపపడకపోతే ఆయన క్షమించలేడని గమనించాము. నాకు, "ఒప్పుకొనిన యెడల" అన్న పదం ప్రధమ షరతులా అనిపిస్తున్నది. అలాంటప్పుడు, మరొక విధంగా అనిపించే మరి రెండు వచనములు నాకు జ్ఞాపకమొచ్చుచున్నవి.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టినవాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"(యోహాను 3:16)

నిజమే. నేను పుట్టక ముందే నాకు క్షమాపణ అవసరం కాక ముందే ఆయన తన కుమారుని అనుగ్రహించినాడు.

"అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా, మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను"(రోమా 5:8)

ఈ వచనములు తెలియజేప్పేదేమిటంటే, యేసుక్రీస్తును మన కొరకు ఈ లోకమునకు పంపకముందే, దేవుడు మనలను ప్రేమించాడు, అంటే ఏ షరతులు లేకుండానే ప్రేమించాడు.

గనుక, దీనర్థమేమిటి? ఆయన మనలను ప్రేమించాడు గానీ, క్షమించలేదంటారా? లేక, మనం షరతులను నెరవేర్చగలిగినప్పుడే ఆయన మనలను ప్రేమించగలడంటారా? ఆయన మనలను క్షమించకున్నట్లయితే, మన పట్ల ఆయన వైఖరి ఏమిటి? మనం పాపం చేసినప్పుడు ఆయన వైఖరిలో ఏమైనా మార్పులు చోటుచేసుకొంటాయా? మన పట్ల ఆయన వైఖరిని మార్చుటకు కన్నీటితో ఆయనను వేడుకోవాలంటారా? మనలను క్షమించునట్లుగా, మనలను ఇక నెన్నటికినీ విస్మరించకుండునట్లు, తృణీకరించకుండునట్లు, శిక్షించకుండునట్లు ఆయన పాదాలపైబడి ప్రాధేయపడాలంటారా?

క్షమాపణను గూర్చి తెలుకొనే ప్రయత్నములో, ఏమాత్రం పొత్తుకుదరని కొన్ని వివరణలను పరిశీలించాము, అవి క్షమాపణను అర్థం చేసుకొనడానికి ఉపకరించగలవు. ఈ వచనముల పరస్పర విరుద్ధభావములు, వివాదమును, అపార్థమును కలిగించుచున్నవి. దేవుని వాక్యములు ఒకదానితో ఒకటి విభేదించవని మనకు తెలుసు గనుక ఈ పరస్పర విరుద్ధ భావములను ఒకసారి పరిశీలించుదాం, క్షమాపణ యొక్క నిజమైన అర్థమును అన్వేషించుదాం, తద్వారా ఈ అంశమును మరింత బాగా అర్థంచేసుకోవడానికి ప్రయత్నిద్దాం. దాని వలన ఈ విషయమును బాగా గ్రహించగలగడం మాత్రమే గాక మన మనస్సాక్షి మరింత స్వచ్ఛమై, దేవుని గొప్ప ప్రణాళికను, ఆయన మహా ప్రేమను మరింతగా ఆరాధించుటకు దోహదపడుతుంది.

క్షమాపణ అనే పదం ఉపయోగించబడిన ప్రతిసారి, పరస్పర సంబంధమున్న - కాని - విభిన్నమైన సంగతులను గూర్చి లేక వ్యవహారమును గూర్చి బైబిల్ గ్రంథము స్పష్టముగా ఉద్ఘోదిస్తుంది. బైబిల్లో ఉన్న క్షమాపణ అనే పదం, మాతృ భాషయైన హెబ్రీ లేక
గ్రీకు భాషలలో వినియోగించబడిన వివిధ పదముల విభిన్న తాత్పర్యముల తర్జుమా అని గమనించబోతున్నాము. మన భాషలో ఆ పదమునకు ఉన్న విభిన్నభావనలకు తగ్గట్టుగా అనేక పదములు గాక "క్షమాపణ" అనే ఒకే పదం వినియోగించబడిన హేతువు చేత ఈ విషయములో మనం తరచుగా అయోమయమునకు గురియవుతున్నాము. క్షమాపణను గూర్చి పఠించేకొలదీ ఇందులో ఉన్న శుభవర్తమానమును మీరు కనుగొనగలరు. క్షమాపణను గూర్చిన పూర్తి అవగాహన కలిగినప్పుడు, అది, అపరాధభావమును ఎదుర్కొనడానికి ఎంతో సహాయం చేస్తుంది, ఇది నిజముగా శుభవార్తే కదా.

క్షమాపణను గూర్చిన వివరణలో, ఇది ఇరుపక్షముల వ్యవహారమని గ్రహించగలిగినాం గనుక దీని గురించి మరింత తెలుసుకొనే ప్రయత్నం చేద్దాం. ఇప్పుడు దయచేసి(6 భాగములలో) 3వ భాగమును చదవండి.

www.jesus-resurrection.info

# క్షమాపణ గూర్చి తెలియజేసే (బైబిల్)లేఖన భాగములు

(మూడవ భాగము) **మనకున్న సాధారణ అవగాహన.**

పాత నిబంధనలోను, క్రొత్త నిబంధనలోను, ''క్షమాపణ'' అని తర్జుమా చేయబడిన విభిన్నమైన వాస్తవ పదముల అర్థమును మనం జాగ్రత్తగా పరిశీలించగలిగితే అవి, ఆ వాక్యభాగములను సరిగా అర్థం చేసుకోవడానికి మనకు సహాయం చేస్తాయి. క్షమాపణను గూర్చి తెలియజేసే అనేక వాక్యభాగములను, వాటిని వినియోగించిన తీరును గూర్చిన కొన్ని ఉదాహరణలను గమనించుదాం. ఇది ఇరుపక్షముల వ్యవహారమని ముందుగానే మీకు తెలియజేసాను గనుక ఒకొక్క పక్షముగా ఉన్న అర్థమును విడివిడిగా గమనించుదాం.

---

మొదటిగా, క్షమించబడవలసిన వ్యక్తికి క్షమాపణ ఎలా వర్తిస్తుందో, ఆ తరువాత, ఆ క్షమాపణకు అర్హులెవరో గమనించుదాం. మనం పరిశీలించవలసిన మొదటి హెబ్రీ భాషా పదం "నసా""nasaw" (Strong's number 05375). బరువులు మోస్తున్నవారిని దృష్టిలో పెట్టుకొని చెప్పే సందర్భములో: వారి బరువు తీసివేయబడుతుంది అనడానికి; అది తొలగించబడుతుంది అని చెప్పడానికి, ఈ పదమును వాడతారు. ఈ పదమునకు ఏ విధముగా వాడతారో, దాని అర్థమునకు ఉన్న విభిన్న భావములు ఏమిటో, ఆన్‌లైన్ బైబిల్ చెప్పిన విధంగా ఈ క్రింద విపులీకరించడం జరిగింది.(www.onlinebible.net).

హెబ్రీ భాషలో – నసా (5375) - (తేలికచేయడం, ఎత్తివేయడం, మొదలగునవి...)పైకెత్తివేయడం - 219; మోయడం - 115, తీసివేయడం - 58, తేలికచేయడం - 34, ఎత్తుకోవడం - 30, (తీసుకొని, ఎత్తుకొని)పోవడం - 22, భరించడం - 22, అంగరకము మోయడం - 18, క్షమించడం - 16, అంగీకరించడం - 12, హెచ్చించడం - 8, పట్టించుకోవడం - 5, పొందుకోవడం - 4, గౌరవం - 3, ఇతర భావములు - 74; 654.

* పైకెత్తివేయడం, భారమును ఎత్తుకోవడం, మోయడం, తీసుకోవడం
* పైకెత్తడం, పైకెత్తివేయడం
* భరించడం, మోయడం, ఊతమివ్వడం, నిలబెట్టడం(నిలదొక్కుకోవడం), ఓర్చుకోవడం
* తీసివేయడం, తీసుకొనిపోవడం, మోసుకుపోవడం, క్షమించడం
* ఒకని(దుర్మార్గమును) భరించేటట్టు చేయడం.
* తీసుకొని వచ్చేటట్టు చేయడం, తేవడం.

**"నసా" అనే పదమును వాడిన లేఖన భాగములను కొన్నిటిని ఇప్పుడు పరిశీలన చేద్దాం:**

"నీ ప్రజల దోషమును పరిహరించియున్నావు(నసా), వారి పాపమంతయు కప్పివేసియున్నావు'' (కీర్తనలు 85:2)

బైబిల్ గ్రంథములో, క్షమాపణను గూర్చి తెలియజేసే లేఖన భాగములన్నిటిలో, ఈ వాక్యము కూడా చక్కని భావము గలది. దేవుడే ప్రజల దోషమును తీసివేసినాడు గనుక వారు దానిని భరించాల్సిన అవసరం లేదు. మరొక వాక్యభాగమును పరిశీలిద్దాం:

"చేయకూడదని యెహోవా ఆజ్ఞాపించినవాటిలో దేనినైనను చేసి ఒకడు పాపియైనయెడల అది పొరపాటున జరిగినను
అతడు అపరాధియై తన దోషమునకు శిక్ష భరించును(నసా).'' (లేవి 5:17)

ఒక బరువును మోసుకుపొమ్మన్నట్లుగా, లేక భారమును భరించమన్నట్లుగా, ఇక్కడ "నసా" అను పదమును "భరించడం" అని తర్జుమా చేసారు. తన అపరాధముతో పాటుగా తన దుర్మార్గచర్యలకు ప్రతిఫలముగా పాపి ఈ శిక్షాభారమును మోస్తుండవచ్చు; ఇది అవమానముతో కూడినది, పాపమునకు ప్రతిఫలముగా ఎదుర్కొనవలసిన పర్యవసానం; క్షమాపణ మాత్రమే ఈ గొప్ప భారమును ఎత్తివేయగలదు.

"నా బాధను, నా వేదనను కనుగొనుము, నా పాపములన్నిటినీ క్షమింపుము.'' (కీర్తనలు 25:18)

ఈ వచనములో, పాపక్షమాపణతోనే బాధ, వేదన తీసివేయబడుతుంది అని గమనించవచ్చు. ఈ వచనము, ఏ విధమైన బాధ, వేదనలను గూర్చి చెబుతుందంటారు? ఇది ప్రథమముగా గాయపడిన మనస్సును గూర్చినదేనని నా ఉద్దేశం. అయినప్పటికీ, అది ఏవిధముగా సంభవిస్తుందో నిజముగా తెలుసుకొనగలిగితే, ఒక వైపు, పాపమునకు, అపరాధ భావమునకు మధ్య చెప్పకోదగిన సంబంధం ఉందని కనుగొనగలము, మరో ప్రక్క వ్యాధికి, దానికి మధ్య ఉన్న భాంధవ్యమును గుర్తించగలము.

"తన అతిక్రమములకు పరిహారము(నసా) నొందినవాడు,
తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు.'' (కీర్తనలు 32:1)

క్షమించబడిన వ్యక్తి ధన్యుడవడం లేక సంతోషం పొందుకోవడం "నసా"క్షమాపణ యొక్క ప్రతిఫలమే. క్షమించబడిన వానికి మంచి ఫలం లభిస్తుంది. క్షమించబడిన వ్యక్తి నొద్ద నుండి భారమును తొలగించడముతో ఇది ముడిపడియున్నది.

**తర్వాతి హెబ్రీ భాషా పదము "సలాహ్"**(calach):

హెబ్రీ – సలాహ్ (5545) - క్షమించుట - 19, క్షమించేయడం - 13, మన్నించడం - 13, ఉపేక్షించడం - 1; 46.

అర్థం: క్షమించడం, మన్నించడం

క్షమించబడడం

www.jesus-resurrection.info

బైబిల్ గ్రంథమునందు క్షమాపణను గూర్చి తెలియజేసే లేఖనభాగములలో ఈ "సలాహ్" అనే పదము ఎలా ప్రయోగించబడినదో పరిశీలించుదాం.

"ఆయన నీ దోషములన్నిటినీ క్షమించువాడు, నీ సంకటములన్నిటినీ కుదుర్చువాడు."(కీర్తనలు 103:3)

ఈ వచనమును బట్టి, క్షమించేవాడు దేవుడేనన్న సంగతి బోధపడుతున్నది. క్షమించేవాడు ఆయనే. అంతేకాక, క్షమించబడడానికి, స్వస్థతకు మధ్య, మరొక ఆశక్తికరమైన సంబంధము ఇక్కడ కనబడుతున్నది.

"భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను, దుష్టులు తమ తలంపులను మానవలెను, వారు యెహోవా వైపునకు తిరిగినయెడల ఆయన వారి యందు జాలిపడును. వారు మన దేవునివైపు తిరిగినయెడల ఆయన బహుగా క్షమించును ."(యెషయా 55:7)

ఈ వచనము, ఇంతకు పూర్వం మనం చూచిన వాక్యభాగములాగ కనబడుచున్నది. దీని ప్రకారం, మానవులు మొదటిగా తన మార్గమును విడిచి దేవుని వైపునకు మళ్ళాలి, ఆ తరువాత దేవుడు వారిని మన్నిస్తాడు, లేక క్షమిస్తాడు.

"నేను యూదా వారికి చేయనుద్దేశించు కీడంతటిని గూర్చి వారు విని, నేను వారి దోషమును వారి పాపమును క్షమించునట్లు తమ దుర్మార్గతను విడిచి పశ్చాత్తాపపడుదురేమో."(యిర్మీయా 36:3)

ప్రజలు తమ దుర్మార్గమును విడిచివస్తే, దానికి ప్రతిఫలముగా, వారు క్షమించబడతారని మరొకమారు గమనించవచ్చు.(యోనా గ్రంథములో నినెవే పట్టణస్థులు చేసిన దానిని జ్ఞాపకం చేసుకోండి, ఈ వచనము అటువంటి మార్పును కోరుతోంది. )

"మేము తిరుగుబాటు చేసినవారము, ద్రోహులము. నీవు మమ్మును క్షమింపలేదు."(విలాప 3:42)

ఈ సందర్భములోనైతే, వారు పాపము లేక నేరము చేసారు గనుక, పశ్చాత్తాపపడడానికి బదులుగా తిరుగుబాటు చేసారు గనుక దేవుడు వారిని క్షమించలేదు. దేనినో తొలగించబోతున్నారన్న అర్థాన్ని "నసా", "సలాహ్" అనే ఈ రెండు పదములు మనకు తెలియజేయుచున్నవి. నీవు క్షమాపణను పొందుకున్నప్పుడు, నీనుండి దేనిని తొలగించుచున్నట్లు భావించాలి? - అపరాధమును, అవమానమును, రుణమును తొలగించుచున్నారు. క్షమాపణను అందుకోవాల్సిన ద్రోహికి సంభవించుచున్న దానిని ఈ వాక్యము తెలియజేయుచున్నదని గమనించుచున్నావా?

**క్షమాపణను గూర్చి క్రొత్త నిబంధనలో వినియోగించబడిన మరి రెండు పదములను గమనించుదాం. మొదటిది "ఆఫియెమీ":**

**గ్రీకు భాషా పదము – ఆఫియెమీ(863)**(పంపించివేయడం, వెళ్ళడం), విడిచి వెళ్ళడం - 52, క్షమించుట - 47, భరించడం - 14, అడ్డువేయడం - 8, విడచుట - 6, ఒంటరిగా చేయుట - 6, ఇతర భావములు - 13; 146.

అర్థం: * పంపించివేయడం(అపరాధమును)
* ఆమోదించడం, అనుమతించడం, అభ్యంతర పరచకపోవడం, ఒక వ్యక్తి ఒకటి అప్పగించడం
* విడిచిపెట్టుట, ఒకని నుండి తొలగిపోవుట

ఇక్కడ ఆ పదమును వాడిన సందర్భములను పరిశీలించుదాం:

"ఇదిగో జనులు పక్షవాయువుతో మంచముపట్టియున్న యొకని ఆయన యొద్దకు తీసుకొనివచ్చిరి.
యేసు వారి విశ్వాసమును చూచి - కుమారుడా ధైర్యముగా నుండుము నీ పాపములు క్షమింపబడియున్నవని
పక్షవాయువు గలవానితో చెప్పెను."(మత్తయి 9:2)

ఈ భాగములో, మొదటి మార్పు ఎవరిలో చోటుచేసుకున్నదో చెప్పగలరా? దేవునిలోనా, లేక రోగిలోనా? ఈ వ్యక్తినుండి దేనిని తొలగించబోతున్నారు? ఇక్కడ ఉపయోగించిన పదం "ఆఫియోమీ" అని గుర్తుంచుకోండి - అవమానము, అపరాధము, మొదలగునవి.

**క్షమాపణను గూర్చి తెలియజేసే వాక్యభాగములలో వినియోగించబడిన రెండవ పదం "అపొలుఓ"(630)**దీని అర్థం కూడా దాదాపుగా పైపదం యొక్క అర్థమును పోలినదే. విడుదల చేయడం, విడిపించడం వంటివి.

"అప్పుడాయన వానిని చేరదీసి, స్వస్థపరచి, పంపివేసి..."(లూకా 14:4)

యేసుక్రీస్తు మరణం వలన విశ్వాసి హృదయములో లేక మనస్సులో దేవుడు నిర్వర్తించిన పనిని ఈ రెండు హెబ్రీ మరియు గ్రీకు పదములు సూచించుచున్నవి. క్షమాపణ అనేది, పాపము పర్యవసానమంతటినీ "రద్దు చేయడం"తో ముడిపడియున్నది. క్షమాపణ గూర్చి తెలియజేసే ఈ వాక్యభాగములన్నియు క్షమించబడే వాని పక్షముగా జరుగుచున్న సంగతులను తెలియజేయుచున్నవి. తర్వాతి భాగములో, క్షమాపణను గూర్చి తెలియజేసే ఇతర వాక్యభాగములను, క్షమించేవాని పక్షముగా ఆలోచించుచూ పరిశీలన చేద్దాం.

క్షమాపణను గూర్చిన మిగిలిన విషయమును తెలుసుకోవాలంటే 4వ భాగమును చదవండి.

www.jesus-resurrection.info

# లేఖనములలో ఉన్న క్షమాపణ

(నాల్గవ భాగము) **క్షమాపణకు ఉన్న ఇతర వివరణలు.**

దేవుని హృదయములో ఏమి జరుగుతోంది? ఇంతవరకూ, క్షమించబడే వ్యక్తికి క్షమాపణ ఎలా వర్తిస్తుందో పరిగణించాము. ఇప్పుడు, ఈ ఇరు పక్షముల వ్యవహారములో, రెండవ పక్షముగా అది ఎలా పరిగణించవచ్చో గమనించుదాం. క్షమించేవాని గురించి ఆలోచిద్దాం. గుర్తుంచుకొండి, మనం క్షమించబడవలసినవారము, క్షమించవలసినవాడు దేవుడే. దేవుని హృదయములో ఏమి జరుగుచున్నదో గమనించుదాం,పాపులమైన మన గురించి ఆయన ఏమనుకొంటున్నారో, ఆయన భావోద్రేకాలలో సంభవించే మార్పులను పరిశీలించుదాం.

ఈ వాక్యమును మరియొకసారి పరిశీలించండి:

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.'' (యోహాను 3:16)

దైవకుమారుడు మన కొరకు మరణించునట్లు, దేవుడాయనను ఒక వరముగా ఈ లోకమునకు పంపకముందే, ఆయన హృదయంలో మానవుల పట్ల అనంత ప్రేమ కలదు. ఈ క్షమాహృదయమును, ఆయన సిలువ మరణమే వెల్లడి చేసిందనుకుంటే పొరబాటే, యేసుక్రీస్తు సిలువయాగమునకు ముందే ఈ ప్రేమ దేవునిలో వసించింది. ఒకవేళ ఆయన హృదయములో ముందుగానే ఈ ప్రేమ ఉండియుండకపోతే, సిలువలో బలియాగము జరిగే అవకాశమే లేదు. ఈ ప్రపంచం పట్ల ఆయనకు అమితమయిన ప్రేమఉన్నది గనుక మన కొరకు తన ఏకైక కుమారుని పంపించినాడు. ఈ విషయము చాలా ప్రాముఖ్యమైనది, ఎందుకంటే, యేసయ్య సిలువయాగము సంభవించేంత వరకు దేవుడు మన పట్ల ఉగ్రుడైయుండేవాడని చాలామంది ఇప్పటి వరకు భావిస్తున్నారు. సిలువద్వారా, దేవుడు తన శతృత్వమును విడిచిపెట్టి మన విషయమై ఉపశమనం పొందాడని, మానవుల పట్ల ఆయనకున్న విరోధభావమంతా తొలగిపోయిందని చాలామంది బోధిస్తారు. ఏదిఏమయినా, సిలువ, దేవునికి మనపట్ల ఉన్న భావోద్రేకాలలో ఎటువంటి మార్పును కలిగించలేదు; దానికి భిన్నంగా, సిలువయాగము జరుగక ముందే, చాలాకాలం నుండి మనపట్ల దేవుని హృదయములో ఉన్న లోతైనప్రేమను ప్రదర్శించినది.
ఆ సిలువ ఆయన హృదయదర్పణం. క్షమాపణ విషయములో, దేవుని అంతర్యమును గూర్చి తెలియజెప్పే మరొక వాక్యభాగమును గమనించండి:

"దేవుడు మన హృదయముకంటే అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు గనుక మన హృదయము ఏ యే విషయములలో మనయందు దోషారోపణ చేయునో ఆ యా విషయములలో....'' (1యోహాను 3:20)

తప్పని తెలిసి తెలిసి చేసిన కొన్ని పొరబాటుల విషయములో మన హృదయము మనలను లోపటనుండి సాధించడం మనమందరమూ అనుభవించలేదా? ఇక్కడ భక్తుడైన యోహాను ఆ విషయమునే వ్రాస్తున్నాడు, మన మనస్సాక్షి మనయందు దోషారోపణ చేస్తున్నప్పుడు, మనం అపరాధభావపు భారముతో సతమతమవుచు పెనుగులాడుతుంటాము, గనుక దేవుని యొద్దనుండి శిక్షావిధి కలుగుతుందని భావించకూడదు. దేవుడు మన హృదయము కంటే అధికుడు. మన మనస్సాక్షి, మన హృదయము మనలను సాధిస్తున్నప్పటికీ, ఆయన క్షమగల ఆత్మ మనలను ఆ పాప ఫలితము నుండి విడిపించుటకు పనిచేయుచునే ఉన్నది. ఇప్పుడు అదే వాక్యమునకు గల మరొక అనువాదమును గమనించండి:

"మన హృదయాలు మనల్ని గద్దించినప్పుడు, దేవుడు మన హృదయాలకన్నా గొప్పవాడు. అన్నీ తెలిసినవాడు కనుక, మనం నోటి మాటలతో కాక క్రియారూపంగా సత్యంతో ప్రేమను చూపుదాం. అలా చేస్తే మనం సత్యానికి చెందిన వాళ్ళమని తెలుసుకొంటాం. పైగా ఆయన సమక్షంలో దేవుడు మన హృదయాలకన్నా గొప్పవాడని, మన హృదయాలకు నచ్చ చెప్పగలుగుతాం. ప్రియ మిత్రులారా! మన హృదయాలు మన మీద నిందారోపణ చేయలేనిచో మనకు ఆయన సమక్షంలో ధైర్యముంటుంది.'' (1యోహాను 3:19-21)

మనలను జాగ్రత్తగా కనిపెడుతూనే మన పొరబాట్లను దేవుడు అనుమతిస్తుంటాడు. చాలా కాలం క్రితం, నేను ఒక చిన్న ఉపాయమును నేర్చుకొన్నాను, అది నాజీవితమును కొనసాగించడానికి ఎంతో ఉపయోగపడినది. అది నీవుకూడా నేర్చుకొని యుండియుండవచ్చును. ఆ ఉపాయమేమిటంటే, ఏదయినా తప్పు చేసినప్పుడు నీ మనస్సును నీవు గాయపరచుకొంటూ కూర్చుంటే కుదరదు, లేదా ఏదోఒక చెడ్డనిర్ణయం చేసెయ్యకూడదు, గందరగోళము చెందకూడదు. మనం మనుషులము, తప్పులు చేయడం మానవసహజం. అలాగని తప్పులు చేయడం మంచి లక్షణం కాదు, దాని వలన కొన్ని విపత్కర పరిణామములు మనం ఎదుర్కోవలసి వస్తుంది. నీవు పరిపూర్ణుడవు కావని ఒప్పుకోవలసినదే, నీ జీవితములో ఏది చెయ్యాలనుకొన్నా అది సరిగా చేయడానికి కృషిచేయి. అలా మనం జీవించాలని దేవుడు కోరుకుంటున్నాడు. మనం మన భారములను మోసుకొంటూ యాతనపడడం దేవునికి ఇష్టంలేదు. అందుకే ఆయన మనలను క్షమిస్తున్నాడు; మనలను మనం క్షమించుకోవాలని ఆశిస్తున్నాడు.

యోహాను సువార్త 8వ అధ్యాయములో, వ్యభిచారములో పట్టబడ్డ స్త్రీని కనుగొనగలము. యేసయ్య, ఆమెను నిందించుచున్న ప్రజలను ఉద్దేశించి "మీలో పాపములేని వాడెవడో, వాడు మొట్టమొదట ఆమె మీద రాయి వేయవచ్చు"నని చెప్పి, వంగి, నేలమీద వ్రాయుచుండెను. యేసయ్య, నేల మీద వారి పాపములను వ్రాయుచున్నాడని చాలామంది భావిస్తారు. ఆమెను నిందించినవారు మెల్లగా జారుకున్న తరువాత, యేసయ్య, ఆమెతో ఇలా అన్నారు:

"యేసు తలయెత్తి చూచి - అమ్మా, వారెక్కడ ఉన్నారు? ఎవరును నీకు శిక్ష విధింపలేదా? అని అడిగినప్పుడు, ఆమె - లేదు ప్రభువా అనెను. అందుకు యేసు - నేనును నీకు శిక్ష విధింపను; నీవు వెళ్లి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను.'' (యోహాను 8:10-11)

దేవుని స్వభావలక్షణములను మానవులకు ప్రతిభింబించే మూర్తిమత్వమైన యేసయ్య, వ్యభిచారితోను ఆమెను నిందించుచున్న ప్రజలతోను జరిగిన ఈ సన్నివేశములో ఒక విషయం మనకు స్పష్టపరచుచున్నాడు, అదేమిటంటే, పాపుల విషయములో తన వైఖరి, సంపూర్ణ ప్రేమ మరియు క్షమాపణలతో నిండుకొనియున్నదని. ఆయన మన విషయములో అలా భావిస్తున్నాడని ఏమాత్రం ఊహించం,

www.jesusresurrection.info

అయితే విశ్వాసము అనేది "ఒక భావము"కాదు. మనము పాపులమైనప్పటికీ, ఎంత ఘోరపాపులమైనప్పటికీ, ఆయన మనలను ప్రేమించుచున్నాడని, క్షమించుచున్నాడని విశ్వసించడమే మనపని. మనం అలా భావించినా, భావించకపోయినా, దేవునిపట్ల మనకు ఇటువంటి విశ్వాసముండాలి. మనమనుకొనుచున్న దానికి వ్యతిరేకముగా ఇటువంటి నమ్మకమును కలిగియుండడం నిజముగా ఒక పోరాటమే. ఇది విశ్వాస పోరాటం.

ఈ స్త్రీ అప్పటికి తన పాపములను ఒప్పుకున్నదా(పశ్చాత్తాపముతో)? - లేదు;
యేసుక్రీస్తు రక్షకుడని ఆమెకు తెలుసా ? - లేదు;
పాపపశ్చాత్తాప ప్రార్థనలేవైనా ఆమె చేసినదా? - లేదు.

దేవుని హృదయములోనున్న క్షమాపణ, సిలువయాగమును అధిగమించడం మాత్రమే కాదు, మనం మన పాపముల విషయములో ఏమాత్రం పశ్చాత్తాపపడకముందే, విశ్వాసముతో ఆయనవైపునకు తిరుగకమందే ఆయన మనలను క్షమించినారు. ఈవిధమైన క్షమాపణ, పాపుల విషయములో ఏరకమయిన ఆలోచన విధానమును దేవుడు కలిగియున్నాడో తెలియజేయుచున్నది. దేవుని మంచితనమే మనలను పశ్చాత్తాపపడేటట్లు చేస్తుంది. మనము ఆప్రేమకు ఏవిధముగాను ప్రతిస్పందించకముందే ఆయనకు మనపట్ల ప్రేమ ఉన్నది. గనుక, దేవుని పక్షముగా క్షమాపణను వివరించగల పదం ఏదయినా ఉన్నదా? అవును ఉంది, ఆ పదమే **"ఖారిడ్జోమాయి".**

గ్రీక్ **– ఖారిడ్జోమాయి(5483)** - క్షమించుట - 11, ఇవ్వడం - 6, ఉచితముగా ఇవ్వడం - 2, అందించడం - 2, అనుగ్రహించడం - 1, నిజముగా క్షమించడం - 1; 23

* ఒకరికి అంగీకారమైన లేక అనుకూలమైన దానిని చేయడం, ఒకరికి మంచి చేయడం, ఆనందం కలిగించడం.
* ఒకరికి దయను పంచడం, దయాళుత్వమును చూపడం, ఉపకారము చేయడం.
* క్షమాపణను అనుగ్రహించడం, మన్నించడం.
* దయతో ఇవ్వడం, ఉచితముగా ఇవ్వడం, అనుగ్రహించడం.

ఈ "ఖారిడ్జోమాయి" అనే పదమును వాడిన వాక్యభాగములను ఇప్పుడు పరిశీలించుదాం:

"మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా, ......
మన అపరాధములన్నిటిని క్షమించి, ఆయనతో కూడ మిమ్మును జీవింపజేసెను;...'' (కొలొస్స 2:13-15)

దేవుడు నిన్ను ఖారిడ్జోమాయి చేసాడు. ఎప్పుడు? - నీవు నీ అపరాధముల వలన మృతమై యుండగా.

మనము పశ్చాత్తాపముతో మన పాపములను ఒప్పుకోకముందే ఇది జరిగిందా? - అవును.

ఈ క్షమాపణ(ఖారిడ్జోమాయి) ఎక్కడ జరిగింది? ఎవరి హృదయములో జరిగింది? - దేవుని హృదయములో ఖారిడ్జోమాయి సంభవించింది.

"ఒకని యెడల ఒకడు దయకలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము
మీరును ఒకరినొకరు క్షమించుడి.'' (ఎఫెసీ 4:32)

ఈ వచనమును బట్టి ఆలోచిస్తే, దేవుడు మిమ్మును ఎప్పుడో క్షమించేసాడంటారా? - అవును.

"గనుక మీరిక వానిని శిక్షింపక క్షమించి ఆదరించుట మంచిది.
లేనియెడల ఒకవేళ వాడు అత్యధికమైన దు:ఖములో మునిగిపోవును.'' (2 కొరింథీ 2:7)

నీవెవరినైనా క్షమిస్తే, ఆ క్షమాపణ మొదటిగా నీ హృదయములో సంభవిస్తుంది, ఔనా? క్షమాపణ పొందుకొనేవాని హృదయమును అది ప్రభావితం చేసినా చేయకపోయినా, అది నీ హృదయములో జరిగితీరాలి. ఎవరివిషయములోనైతే నీ హృదయము వెఱ్ఱికోపముతో ఊగిసలాడిపోతున్నదో ఆ వ్యక్తిని ఆదరించగలవా? లేదు ఆదరించలేవు. నీ హృదయములో ఆ ఖారిడ్జోమాయి ముందుగా సంభవించాలి అప్పుడే అది సాధ్యం. మొదటిగా నీ హృదయములో ఆ క్షమాపణ జరగాలి.
ఈ వ్యత్యాసమును నీవు అర్థం చేసుకున్నావో లేదో పరీక్షించుదాం. ఈ క్రింది వాక్యభాగమును చూడండి:

"మీరు దేనిగూర్చియైనను ఎవని క్షమించుచున్నారో నేనును వానిని క్షమించుచున్నాను.
నేనేమైనా క్షమించియుంటే .... మీ నిమిత్తము క్రీస్తు సముఖమునందు క్షమించియున్నాను;....'' (2 కొరింథీ 2:10,11)

ఈ రెండవ "క్షమాపణ" అందించబడుతున్నది, ఎందుకంటే అది స్పష్టముగా ఊహించినదే, మరియు అది అదేవిధమయిన క్షమాపణ, ఎందుకంటే అది "నేనును వానిని క్షమించియున్నాను" అని చెబుతోంది.
"మీరు దేనిగూర్చియైనను ఎవని క్షమించుచున్నారో". ఇక్కడ ఒక ప్రశ్న - ఇది ఏరకమైన "క్షమాపణ"- అది, "ఖారిడ్జోమాయి"నా లేక "ఆఫియెమీ"/ఆపాలుఒ అంటారా? - అది ఖారిడ్జోమాయి.

ఈ క్షమాపణ, క్షమించేవానిలో జరిగేదా? లేక క్షమించబడవలసిన వానికి ఆరోపించబడుతున్నదా? - క్షమించేవానికి చెందినది. ఎందుకంటారా? నీవిలా జవాబివ్వాలని అనుకోవచ్చు: అక్కడ "మీరు..ఎవని క్షమించుచున్నారో"అని చెప్పబడినది కాని అక్కడ మరొక కారణం ఉంది. దేవుని క్షమాపణను అందుకొన్న క్షమించబడేవాని హృదయములో సంభవించే మార్పులను సూచిస్తూ చెప్పబడిన అనేక వచనములు కలవు.
నీవు క్షమించబడవలసిన వానిని(దోషిని) క్షమించినప్పుడు, ఆ క్షమాపణ "ఆఫియెమీ"/"అపాలుఒ" అయితే, క్షమించబడేవాని హృదయములో ఏమి జరుగుతుంది? - అపరాధ భావం, అవమానం తొలగించబడినవి. అలాగయితే ఇక్కడ మాట్లాడుచున్న పౌలు గాని, లేక మరియెవరైనా వచ్చి ఆ అపరాధభావనను, అవమానమును తీసివేయగలరా? - లేదు, అది ఈపాటికి వెళ్లిపోయింది. అక్కడ లేని దానిని ఎలా తొలగించగలం. క్షమాపణను ఈ అధ్యయనాన్ని కొనసాగించండి.

(6 భాగములలో)5వ భాగమును కూడా చదవండి.

www.jesusresurrection.info

# లేఖనములలో ఉన్న క్షమాపణ - మరిన్ని వాక్య ఆధారములు

(ఐదవ భాగము) **పాపమునకు, క్షమాపణకు మధ్య ఉన్న సంబంధమును విశదీకరించుట.**

క్షమాపణను గూర్చి మరిన్ని వాక్య భాగములను, పదములను పఠించుదాం, వాటి ద్వారా, క్షమాపణకు ఉన్న రెండు పార్శ్వములు కలసి ఎలా పనిచేయగలవో అధ్యయనం చేద్దాం. దయచేసి ఈ వాక్యభాగములను నీ బైబిల్ గ్రంథములోనుండి చదవడానికి ప్రయత్నించుము.

**క్షమాపణ గురించి మనకెక్కువగా తెలుపగలిగే వాక్యభాగం - కొలొస్స 2:13-14(కొలొస్సయులకు వ్రాసిన పత్రిక 2వ అధ్యాయమును కాస్త విపులముగా అధ్యయనం చేయండి); కొద్దిసేపటి కోసం "క్షమాపణ" అను పదమును విస్మరించుదాం.**

"మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డములేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధములన్నిటిని క్షమించి, ఆయనతో కూడ మిమ్మును జీవింపజేసెను;...." (కొలొస్స 2:13-14)

**ఇక్కడ కొన్ని ప్రశ్నలను అడగాలనుకొంటున్నాం:**

1. దేవుడు, మేకులతో సిలువకు కొట్టి, చేవ్రాతను తుడిచివేసిన,"మనమీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రము" అంటే ఏమిటి?
2. దానిని ఎక్కడ నుండి మనకు అడ్డములేకుండ ఎత్తివేసినాడు?
3. ఎవరి దారికి అడ్డము లేకుండా దానిని ఎత్తివేసినాడు?

**1.** మనమీద ఋణముగా నుండిన పత్రము అంటే ఏమిటి?

"మనమీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును.... దానిమీది చేవ్రాతను తుడిచివేసి" అని వ్రాయబడిన ఈ వచనములో "చేవ్రాతను" అన్న పదమునకు మాతృభాషయైన గ్రీక్‌లో వాడిన పదం - ఖిరోగ్రఫోన్. అది చేతితో వ్రాయబడిన దస్తావేజు, అది ఒక వాగ్దాన పత్రములా వ్యవహరించినది. ఇది ధర్మశాస్త్రమును సూచించడం మాత్రమే కాదుగాని, ఒక వ్యక్తికి వ్యతిరేకముగా చేయబడిన ఆరోపణలకు సాక్ష్యముగా నిలచుచున్నది, మనము ఋణగ్రస్తులమని జ్ఞాపకం చేయుచున్నది. కాబట్టి, ఋణమును ఎత్తివేయడమంటే, దేవుడు, మన పాపఋణమును తొలగించి, నమోదు చేయబడిన ఆరోపణలను తుడిచివేస్తున్నాడు.

**2.** దానిని ఎక్కడ నుండి ఎత్తివేసినాడు? విశేషముగా, ఏ ప్రదేశం నుండి ఎత్తివేసినాడు? ప్రవక్త యిర్మీయా మనకొక జాడను తెలియజేయుచున్నాడు.

"యూదా పాపము ఇనుపగంటముతో వ్రాయబడియున్నది; అది వారి హృదయములనెడి పలకల మీదను చెక్కబడియున్నది; మీ బలిపీఠముల కొమ్ముల మీదను చెక్కబడియున్నది." (యిర్మీయా 17:2)

మన హృదయముల మీద పాపము నమోదు చేయబడినదని బైబిల్ గ్రంథము చెబుతున్నపుడు ఆ వాక్యం దేనిని సూచిస్తున్నది? క్లుప్తంగా చెప్పాలంటే, శిక్షావిధిని గూర్చి, అపరాధమును గూర్చి మనలను పీడించే మనస్సాక్షి మనకందరికి ఉన్నది, మన ప్రవర్తన, వ్యవహారతీరు సత్యదూరమని మనం గ్రహించినపుడు అది మన దోషమును గూర్చి మనలను వేదించడం ఆరంభిస్తుంది. మన పక్షముగా, క్షమాపణ అంటే, మన ఋణమును కొటివేయడమే, పాపస్మృతులను మన మనస్సాక్షి నుండి తొలగించడమే. మన ఆంతర్యములోనున్న అపరాధ భావన నుండి "మనలను విడుదల చేయడమే"..!దైవకుమారుని మరణమునందు మనము విశ్వాసముంచినపుడు దేవుడు మనలో ఈ అద్భుతమైన మార్పును ఆవిష్కరించినాడు. యేసుక్రీస్తును మనకొరకు ఇవ్వడం వెనుక దేవుని ఉద్దేశం ఇదే. దేవుని హృదయములో లేని ద్వేషమును చల్లార్చడం కొరకు యేసుక్రీస్తు సిలువమరణం అనుభవించలేదు, ఆయనను క్షమించేటట్లు చేయడానికి బలియవ్వలేదు, గాని పాపమువలన దెబ్బతిన్న మన మానసిక స్థితిగతులను సరిచేసి, ఆవేదన నుండి మనలను విడుదల చేయడానికి, క్షమాపణ యొక్క ఫలితమును మనం సంపూర్ణముగా అనుభవించేలాగున మనలను బలపరచడానికి, ఆయన కలువరిసిలువలో మరణించినాడు.
ఈ క్రింది వాక్యభాగము ఈ విషయమునే చర్చించుచున్నది:

"నిత్యుడగు ఆత్మ ద్వారా తన్ను తాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తుయొక్క రక్తము, నిర్జీవక్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో ఎక్కువగా శుద్ధిచేయును." (హెబ్రీ 9:14)

క్రీస్తురక్తము - "నిర్జీవక్రియల" వలన ఏర్పడిన అపరాధభావన నుండి మన మనస్సాక్షిని శుద్ధీకరిస్తుంది. మరణమునకు నడిపించే క్రియల ఫలితముగా గాయపడిన మన మనస్సునకు స్వస్థత చేకూరుస్తుంది. మనం ఇక మీదట నెన్నటికి ఆ అపరాధభావనతో నలిగిపోము. అపరాధము, అవమానము తొలగిపోయినవి. అది, ఆయనను కాదు మనలను మార్చేస్తుంది.

..."రక్తము చిందింపబడకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును." (హెబ్రీ 9:22)

www.jesus-resurrection.info

ఇక్కడ వ్రాయబడిన పదం “పాపక్షమాపణ”, దేవుని హృదయములో జరిగే క్షమాపణను గూర్చి తెలియజేసేది కాదు. ఏవిధమైన రక్తము చిందింపబడకముందే తన గొప్పహృదయములో మనలను ఎప్పుడో క్షమించేసాడని మనం ముందుగానే తెలుసుకొన్నాము. మనలను దేవుడు ముందుగానే క్షమించియుండియుండకపోతే, మనకొరకు రక్తము చిందించబడియుండేది కాదు. ఇక్కడ “పాపక్షమాపణ” అన్న పదమునకు ఉపయోగించిన మూలపదం “ఆఫియెమీ”, ఈ పదం - పాపము వలన పాపి హృదయములో ఏర్పడిన అపరాధభావన నుండి ఆవ్యక్తిని దూరం చేసే భావములో ఉపయోగించబడినది. అదేపదం ఈ క్రింది వచనములో కూడా వినియోగించబడినది:

“బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యములో ఉండి పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన
బాప్తిస్మము ప్రకటించుచు వచ్చెను.’’ (మార్కు 1:4)

బాప్తిస్మమంటే చర్మముపై ఉన్న మలినమును నీటితో కడుక్కోవడం కాదు. బాప్తిస్మము చేసే పని ఇంకా లోతైనది, యేసుక్రీస్తు మరణ, భూస్థాపన, పునరుత్థానములలో పాలుపంచుకోవడమునకు సాదృశ్యముగా జరిగేది. బాప్తిస్మమంటే ఇదేనా? అందుకే ముంచుడు బాప్తిస్మమే, బైబిల్ సంబంధమైన బాప్తిస్మము. ఆయన భూస్థాపనకు సాదృశ్యముగా నీవు నీళ్లలో ముంచబడతావు, ఆయన పునరుత్థానమునకు సాదృశ్యముగా నీటిలోనుండి లేపబడతావు.

“దానికి(నోవాహు జలప్రళయము) సాదృస్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము
తీసివేయుట కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము
నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే.’’ (1 పేతురు 3:21)

3. ఎవరి నుండి? ఎవరి దారికి అడ్డము లేకుండా దానిని ఎత్తివేసినాడు?

ఈ ఘనమైన కార్యమును మనలో చేయడం ద్వారా, మన ఋణమును “దారికి అడ్డము లేకుండ” యేసయ్య తీసేసుకున్నాడు. ఎవరి దారి నుండి? ఈ తలంపును పరిశీలించండి: నీవెప్పుడైనా ఎవరికైనా ఏదైనా, తిరిగి ఇచ్చుకోలేనంత ఋణపడియున్నావా? అది, వారితో నీకున్న సంబంధబాంధవ్యాలకు ఎప్పడైనా విఘాతం కలిగించిందా? వారు నీకు ఎదురైనప్పుడు, ముఖం చాటేసావా? ఒకవేళ తారసపడితే, అప్ప సంగతి ప్రస్తావనకు రాకుండా జాగ్రత్త పడ్డావా? ఒకవేళ యేసయ్య సిలువవేయబడియుండకపోతే, మన ఋణభారము, దేవుని యొద్దకు మరెప్పుడు చేరలేకుండునట్లు మనలను అభ్యంతరపరచియండేది. పరలోకపు తండ్రి, మన ఋణమును మనకు విరోధముగా చూపి, మనలను దోషులుగా ఎంచి తన ముఖమును తిప్పివేసుకోవడంలేదు, గాని మన విస్తారమైన పాపం, మనం మన దేవునియొద్దకు సమీపించిపపుడెల్లా, మనకును, దేవునికిని మధ్య అడ్డుగోడగా నిలచి ఆయన ముఖమును మనకు మరుగుచేస్తున్నది. మన ఋణము మన దారికి అడ్డముగా ఉంటూనేఉంది. మన పాపఋణమును తీర్చలేము గనుక ఆయన దగ్గరకు రాలేము. మనలను రక్షించుటకు, యేసయ్య సిలువ మరణమునొందినాడు. మన విమోచన కొరకే, అది మనయొద్ద నుండి తొలగించబడవలెననే ఉద్ధేశ్యముతోనే, ఆయన ఆ ఋణపత్రమును తీసుకొని తన సిలువకు మేకులతో కొట్టినాడు.

దేవుడు, మనకును తనకును మధ్య అడ్డముగా ఉండి అభ్యంతరపరచుచున్న ఆ ఋణపత్రమును యేసయ్యపై పెట్టి, మన పక్షముగా మన పాపఫలితమును ఆయన అనుభవించేటట్లు చేసినాడు. ఆయన ఇలా ఎందుకు చేసాడు? ఎందుకంటే, అప్పటికే, తన మనస్సులో, హృదయమంతటితో మనలను క్షమించేసాడు. మనకు - ఖారిడ్జోమాయి - ఇచ్చేసాడు.

“మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా, దేవుడు
వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి,
దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డములేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధములన్నిటిని క్షమించి,
ఆయనతో కూడ మిమ్మును జీవింపజేసెను;....’’ (కొలొస్స 2:13-14)

కాబట్టి, కొలస్సయ్యులకు వ్రాసిన పత్రిక 2:13లో వినియోగించిన పదం ఏమిటి? - ఖారిడ్జోమాయి. మనకందరికీ బాగా తెలిసిన మరొక వాక్యభాగములో, అపొస్తలుడైన యోహాను క్షమాపణను గూర్చి ఈ విధంగా వ్రాసాడు:

“మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి
సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.’’ (1యోహాను 1:9)

ఇక్కడ మరొకసారి, దేవుని హృదయములో సంభవించే క్షమాపణను గూర్చి మాట్లాడడం లేదు. ప్రజలు పశ్చాత్తాపముతో తనవైపు తిరిగేవరకు వారిని అంగీకరించే మనస్సు దేవునికిలేదని భావించడానికి వీలులేదు. దేవునిని గూర్చిన ఈ అన్యాయపు ఆరోపణను చాలామంది విశ్వసిస్తారు, బోధిస్తారు. ఆయనతో సమాధానపడడానికి మనం మొదటి అడుగు వేయకపోతే ఆయన ముందుకు వచ్చి మనలను కౌగలించుకోలేడు అని వాదిస్తారు. మనమేవిషయములోనైనా, మన దోషములను ఒప్పుకొని, పశ్చాత్తాపముతో ఆయనవైపు తిరుగుదామని మన హృదయములో తలంపు పుట్టకముందే, తన జాలిగల మనస్సుతో మనలను ఎప్పుడో క్షమించేసాడు. మన పాపమును, నీతిమాలిన జీవితమును క్షమించి, మన ఋణమును ఆయన కొట్టివేసాడన్న సంగతిని ఈ వచనం సూచిస్తోంది. క్షమాపణ మనలో జరగాల్సి ఉంది, ఆయనలో కాదు. ఈ వచనములో వ్రాయబడిన “సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును” అన్న పదమును ఒకసారి పరిశీలించండి. ఈ క్షమాపణ, మనలో దేవుడు జరిగించుచున్న ప్రక్షాళన ప్రక్రియకు

www.jesus-resurrection.info

కేంద్రముగా నిలచుచున్నది. మనలో ఉన్న అపరాధభావనను, అవమానభావమును, తొలగించబడాలనే ఆకాంక్షతో, ప్రక్షాళన గావించే దేవునికి మన జీవితములో అవకాశం ఇస్తున్నామాలేదా, లేక అలా జరగాలని కోరుకొంటున్నామో లేదో అనేది అసలు సంగతి. ఇలా శుద్ధీకరించబడాలనే ఆకాంక్షతోకూడిన ఆరాటం మన హృదయములలో మానక కలుగుచునేయున్నది, మనం దేవునికి అవకాశం ఇచ్చేవరకు ఆయన జోక్యం చేసుకోడు.

"మనష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు.'' (మత్తయి 6:14-15)

ఇక్కడ "క్షమించుట" అనే పదస్థానములో మాతృభాషలో వాడబడిన పదం "ఆఫియెమీ", అది "ఖారిడ్జోమాయి" కాదు. మనం ఇతరులను "ఆఫియెమీ" చేస్తే, ఆ క్షమాపణ ఎక్కడ జరుగుతోందంటారు? మనం ఇతరులను క్షమించడం కూడా ఇరు-పక్షముల వ్యవహారమేనని గుర్తుంచుకోండి. ఈ వచనం మనలో జరగుచున్న మార్పును సూచించడంలేదు. అది మనకెలా తెలుస్తుంది? - ఎందుకంటే, క్షమించబడేవాని స్థితిని "ఆఫియెమీ" వివరించుచున్నది. ఇందులోకూడ మనకు భాగం ఉంటేయుండవచ్చును గాని ఆఫియెమీ అనే పదం క్షమాపణ పుచ్చుకొనేవానిని గూర్చి చెబుతున్నది. వారిలోనుండి అపరాధభావనను, అవమానమును తొలగించడమును గూర్చి ఈ వాక్యభాగము సూచించుచున్నదని మనమెలా తెలుసుకోగలం? - ఆ పదం "ఆఫియెమీ" గనుక, అలా భావించవచ్చును.

మనం ఇతరులను క్షమించకపోతే("ఆఫియెమీ"), దేవుడు మనలను క్షమిస్తాడా? అవును, ఆయన క్షమిస్తాడు, ఆయన మనలను క్షమించేసాడు(ఖారిడ్జోమాయి) గాని మనం ఆఫియెమీ పొందము. ఎందుకు పొందము? మనకు విరోధముగా తప్పుచేసినవారి విషయములో, వారు ఆ స్వాతంత్ర్యమును (క్షమించబడిన అనుభూతిని) పొందునట్లు, మనం చేయవలసినదానిని చేయడానికి ఇష్టపడకపోతే, మన హృదయములో ఉన్న అపరాధభావన, అవమానభావము నుండి ఎలా విడుదలపొందగలం?

క్షమాపణకు ఉన్న అర్థము ఒక్కవాక్యములో చెప్పలేనంతగా ఎంతలోతైన భావంకలిగియున్నదో చూసారా? ఇక ఈ అధ్యయనములో ముగింపునకు వచ్చేసాం, చివరిగా 6వ భాగమును చదవండి.

www.jesus-resurrection.info

# పాపక్షమాపణ కొరకు చేసే ఒక ప్రార్థన - ఇది ఒక ప్రార్థన

(ఆరవ భాగము) **ఇది దేవుడు అనుగ్రహించేది కాదు, మనం పొందుకొనేది.**

---

పాపక్షమాపణ కొరకైన ప్రార్థన దేని కొరకు చేసే ప్రార్థనో ఈపాటికి మీకర్థమై యుండియుండాలి. క్షమాపణను ఆశిస్తున్న కొంతమంది - అపరాధభావనంటే, దేవుడు క్షమించకపోవడం వలన మన హృదయములో చెలరేగే వ్యధ లేక బాధ అని భావిస్తారు. వారి ఆలోచన ప్రకారం, తమ విషయములో దేవుని మనస్సు మారినపుడు క్షమాపణ సంభవించగలదని భావిస్తారు. మనలోగనుక ఈ ఆలోచన ఉంటే క్షమాపణ అడగడానికి ఏమాత్రం సంకోచించము.

---

ఈ అధ్యయనం ద్వారా క్షమాపణలో ఏమేమి ఇమిడియుంటాయి అనే విషయములో నీకున్న అవగాహన పెరుగుతున్నదని భావిస్తున్నాను. వాక్యానుసారమైన(బైబిల్) క్షమాపణను తప్పుగా అర్థం చేసేకోవడం వలననే,  అనేక మంది, ఇంకా దేవుని దగ్గరకు రాలేకపోతున్నరనేది ఒకగొప్ప సత్యం. “కావాల్సినంత మంచి నీలోలేదని” నీవనుకొనియుండవచ్చు, లేదా, దేవుడు నిన్ను తన దగ్గరకు చేర్చుకొనవలెనంటే “నీ క్రియలు చక్కపరచుకోవాలి” అని నీవు భావించియుండి యుండవచ్చు. క్షమాపణ అనేది ఇరుపక్షముల వ్యవహారమని నీవు అర్థం చేసుకోవాలి. ఆయన వైపున, తన హృదయములో నిన్నెపుడో క్షమించేసాడు. నీవిషయమైన తన అభిప్రాయాన్ని ఆయన మార్చుకోవాల్సిన అవసరం లేదు. ఆయన నిన్నెపుడు ప్రేమించుచున్నడు, నీలో పాపంవలన ఏర్పడిన అపరాధభావనను, అవమానభావమును తొలగించడానికి తద్వారా క్షమించబడిన అనుభూతిని ఆనందమును నీకు కలిగించడానికి నీవు పుట్టకముందే, అనాదికాలమునుండి, అనేక వనరులను సిద్దపరచియున్నాడు.

నీవైపున, నీపట్ల దేవునిఅభిప్రాయం మార్పుచెందితేనే నీలోఉన్న అపరాధభావన తొలగిపోతుందని నీవు భావించకూడదు, ఆయన నిన్ను ఎప్పుడో క్షమించేసాడు అన్న విషయమును అర్థం చేసుకొని, నీలోఉన్న అపరాధభావనను, అవమానభావమును తీసివేయబడడానికి చేయవలసినవాటిని చేస్తే సరిపోతుంది. పాపముల విషయమై పశ్చాత్తాపపడడమంటే, మనం పాపములో ఉన్నామని గుర్తెరిగి దానినుండి ప్రక్కకు తొలగిపోవడముతో, విడిచిపెట్టడముతో ముడిపడియున్నది. మనం ఇక దానిలో లేనపుడు, దాని విషయమై అపరాధభావముతో, సిగ్గుతో నిండియుండాల్సిన పనిలేదు. - వాటిని కలిగించే పాపం తొలగిపోయినది. అపరాధభావన, సిగ్గు అనేవి మన క్రియల పర్యవసానం. వాటిని కలిగిస్తున్న పనులను/క్రియలను మానేయండి అపుడు అవిలేని జీవితమును అనుభవించగలరు. ఇది చాలా సులభమైన విషయమని అనిపించడంలేదా?

దేవుడెపుడూ మారిపోడు. దేవుడు ప్రేమయై యున్నాడు. కాబట్టి, ఆయన ఏమిచేసినా తన స్వభావమునకు వేరుగా ఏదీచేయడు. మనం మనపద్దతిని మార్చేసుకొన్నాము గనుక ఆయన మనతో భిన్నముగా వ్యవహరిస్తున్నాడు. ఆయన మారిపోడు గనుక ఆయన చర్యలు మారతాయి. ఆయన ప్రేమయైయున్నడు, ఎపుడూ ప్రేమగానే ఉంటాడు. ఆయన కార్యములు ప్రేమగలిగినవి - గాని పరిస్థితులలో మార్పుకలిగినపుడు ఆయన ప్రేమగల కార్యాలు మారుతూఉంటాయి. ఆయన మనలను ఎపుడూ ప్రేమిస్తునే తనముందు పెట్టుకుంటాడు. ఆయన మనలనెపుడూ క్షమిస్తూనే ఉంటాడు, ఖారిడ్జోమాయి చేస్తూనే ఉంటాడు. మనలో ఉన్న అపరాధభావనను, అవమానభావమును తొలగించుటకు ఆయనకు అవకాశమియ్యకున్నట్లయితే, మనకు ఆఫియెమీ/అపొలుఓ చేయనియ్యకపోతే క్షమాపణ జరుగదు. అయినప్పటికీ తన హృదయములో మనపట్ల ఉన్న ప్రేమ మారిపోదు, తొలగిపోదు, మనలను క్షమిస్తూనే, చివరికి క్షమాపణను నిరాకరిస్తున్న వారిని తన ప్రేమలోనికి నడిపించుటకు తాను చేయగలిగినదంతా చేయడం మానడు. చివరికి, పశ్చాత్తాపపడని పాపులు రెండవ మరణములో పాలుపొందునట్లు అనుమతించేటపుడు కూడా ఆయన కనికరముతోనే నిండుకొనియుంటాడు.

**ఇరు పక్షముల వ్యవహారమును విశదీకరించడం:**

క్షమాపణ అనేది, ఇరుపక్షముల వ్యవహారమని మొదటిలోనే గుర్తుచేసాను, ఆ రెండు పక్షములు ఏవంటే - క్షమించేవాడు మరియు క్షమించబడేవాడు. ఈ విషయమును మరికాస్త స్పష్టముగా వివరించనివ్వండి. రెండు పక్షములు ఇందులో పాలుపంచుకొనుచుండగా, నీకు గ్రహించగలిగినదానికన్నా కాస్త ఎక్కువగానే ఈ రెండు ప్రక్రియలు ఒకదానికి కంటే మరొకటి మరింత స్వతంత్రమైనవి.

పాపక్షమాపణ నిమిత్తమైన ప్రార్థన నీవు చేయగానే ఏమి జరగాలని ఆశిస్తున్నావు?దేవుడు తన హృదయములో క్షమిస్తాడని, మనం అంగీకరించినా, అంగీకరించలేకపోయినా, మనం కావాలనుకున్నా, వద్దనుకున్నా, అది మనకు తెలిసినా, తెలియకపోయినా, మనలను ఎపుడో క్షమించేసాడని, మనం గ్రహించాలి. ఆయన క్షమాపణ, ఆయన ఖారిడ్జోమాయి, మన మంచితనమును ఆధారం చేసుకోదు, మన పశ్చాత్తాపముపైనో లేక పాపపు ఒప్పుకోలు మీదనో, లేక మనం నీచమైనపాపాత్ములమని గుర్తించడం మీదనో అది ఆధారపడదు. మనం ఆశీర్వదింపబడాలని, ఆశీర్వాదములు మనకు పంచాలని ఆయన మనలను ప్రేమించుచునే యున్నారు, నీవు నిత్యరక్షణను పొందాలని, దాని కొరకు ఈరోజే నీవు తనవైపు తిరగాలని, తద్వారా తన ప్రేమను, సమ్మతిగల ఆయన మనస్సును నీవు లోతుగా గ్రహించాలని ఆయన ఎంతగానో ఆశించుచున్నారు.

కాబట్టి, క్షమించబడాలని నీవు చేసే ప్రార్థనలలో, క్షమాపణ అంటే ఏమిటో నీకర్థమయ్యింది గనుక, కాస్త జ్ఞానముతో ప్రార్థించు. దేవుడు నిన్ను ఖారిడ్జోమాయి చేయాలని ప్రార్థించవద్దు, ఎందుకంటే ఆయన ఇప్పటికే నిన్ను క్షమించేసాడు(ఖారిడ్జోమాయి చేసేసాడు). “దయచేసి, దయచేసి దేవా, దయజేసి నన్ను క్షమించుము” అని చాలామంది ప్రార్థిస్తారు. వారు బ్రతిమిలాడతారు,

www.jesus-resurrection.info

గోజాడతారు, "దయగలదేవా! నీవునన్ను క్షమిస్తే, నేనిక అలా ప్రవర్తించను" అని ఒట్టుపెట్టేసుకుంటారు. అలా చేసే ప్రార్థన ద్వారా, దేవుని మనస్సు మారుతుందని భావిస్తారు. "దేవా, దయచేసి నన్ను క్షమించగలవా?" అంటారు, మీరు అలా చేయవద్దు - ఆయన నిన్ను ఎప్పుడో క్షమించేసాడు. ఖారిజ్జోమాయి జరగాలని వేడుకోవద్దు, అది చాలాకాలం క్రితమే జరిగిపోయింది. క్షమాపణ కొరకు ప్రార్థించేటపుడు, దేవుడు నిన్ను ఆఫియెమీ/అపాలుఓ చేయమని ప్రార్థించడమొకటే నీముందున్న కర్తవ్యం. తద్వారా ఆయన, నీ హృదయములో ఉన్న అపరాధభావనను, అవమానభావమును తొలగిస్తారు. అయితే, ఆయన అలా చేయాలంటే ఏమిజరగాలి? - నీవు పాపంచేయడం మానివేయాలి. నీవు ఎవరి విషయములోనైతే పొరబాటు చేసావో అది, దేవుడైనా, మరెవరైనా, వారితో సమాధానపడాలి. నీవు చేసిన తప్పుడుపనుల పర్యవసానమే ఆ అపరాధభావన, అవమానభావము/సిగ్గు, గనుక ఆ పనులు ఇక మానుకో!

ఇక ఈఅధ్యయనాన్ని ఈవచనముతో ముగించాలని ఆశిస్తున్నాను - అది మనం ప్రారంభములో చూచినదే:

"అయితే వారును మా పితరులును, గర్వించి, లోబడనొల్లక, నీ ఆజ్ఞలకు చెవియొగ్గకపోయిరి...
**అయితే నీవు క్షమించుటకు సిద్ధమైన దేవుడవును...**"(నెహెమ్యా 9:16 - 17)

**మన్నించడం కూడా క్షమించడంలాంటిదే. ఇపుడిక చివరి పరీక్ష:**

ఆయన ఏమిచేయడానికి సిద్ధముగానున్నాడు? నీమీద కోపగించడమా? - లేదు,

ఆయన హృదయపూర్తిగ క్షమిస్తున్నాడా? - లేదు, అది ఆయన ఎప్పుడో చేసేసాడు.

ఆయనను నీజీవితములోనికి, హృదయములోనికి అనుమతించగానే, నీలోఉన్న అపరాధభావనను, అవమానభావమును/సిగ్గును తీసేయడానికి సిద్ధముగానున్నాడు. ఇక్కడ వ్రాయబడిన "క్షమించుటకు" అన్న పదమునకు, హెబ్రీ మాతృ భాషలో "సలాహ్" అనే పదమును వాడినారు. అది గ్రీకుభాషా పదమయిన "ఆఫియెమీ"కి సరిసమానమైన పదం. నీవిషయమై, దేవునివైపున, ఏమి జరిగిపోయినదో నీవు గుర్తించగలిగినపుడు, ఆయన హృదయములో నీపట్లఉన్న అభిప్రాయమును గుర్తించగలిగినపుడు, ఇది ఎలా పనిచేస్తుందో నీవు గ్రహించగలుగుతావు - ఖారిజ్జోమాయి క్షమాపణ - ఆయనకొరకు ముందుకు సాగడానికి, ఆయన సహాయముతో జీవితమును కొనసాగించడానికి, తద్వారా, ఆఫియెమీ క్షమాపణను నీహృదయములో అనుభవించడానికి సాధ్యమవుతుంది.

**లేఖానానుసారమైన క్షమాపణను గూర్చిన అధ్యయనములో 6వ భాగం సమాప్తం.**

---

## (పాపం క్షమించబడిన)నీ అనుభూతులను, లేక ప్రశ్నలను పంచుకోండి

నీవు క్షమాపణను గూర్చి వ్రాయబడిన ఈ వ్యాసమును చదివి అర్థం చేసుకొనియుంటే, ఈ వ్యాసమును గూర్చి నీకున్న అభిప్రాయములను, తలంపులను, సందేహాలను మాతో పంచుకోవాని ఆశిస్తే, మాకు తెలుపండి. దేవుని క్షమాపణను గూర్చిన మంచి అవగాహన ఈ వ్యాసం ద్వారా లభించియుంటే, ఇది చదువుటకు ఇతరులను ప్రోత్సహించి, వారు కూడా దీవించబడుటకు దోహదపడుము. ఒక వేళ మీకేదైనా ప్రశ్నగానీ, సందేహము గానీ ఉంటే, లేఖనానుసారమైన జవాబును మీకివ్వడానికి ప్రయత్నిస్తాను.

---

## మీ అభిప్రాయములను మాకు మెయిల్ చేయండి.

## మా ఈ-మెయిల్ ఎడ్రెస్: rayfoucher@gmail.com

www.jesus-resurrection.info